కోవిడ్ చైతన్యం పెంచటానికి, కోవిడ్ తో బాధపడుతున్న రోగుల పరిస్థితి ని తెలుసుకోవటానికి ఇంటింటికి వెళ్తున్న కోవిడ్ ఛాంపియన్లు చేయాల్సినవి, చెప్పాల్సినవి.

(గమనిక: మొదటి సారి వెళ్ళినప్పుడు కోవిడ్ 19 గురించిన పుస్తకం ఇవ్వాలి. తరువాత వెళ్ళినప్పుడు 1) కొత్త రోగులు/ వ్యాధి సోకె అవకాశం ఉన్నవారి గురించి తెలుసుకోవాలి లేదా 2) ఇంట్లో ఐసోలేషన్ పాటిస్తున్న రోగుల పరిస్థితి తెలుసుకోవాలి)

## మొదటి సారి బస్తీలో ఒక ఇంటికి వెళ్ళినప్పుడు ఏమి చెప్పాలి? ఎలాచెప్పాలి?

1. కోవిడ్ ఛాంపియన్ మాస్కు పెట్టుకుని, రెండు మీటర్ల దూరం పాటించాలి
2. కోవిడ్ గురించిన మీకిచ్చినపుస్తకం లో రాసినవి ఆ ఇంట్లో వాళ్లకి బాగా అర్థమయ్యేటట్లు చెప్పాలి
3. ముందు మీ గురించి మీరు పరిచయం చేసుకోవాలి. మీరు ఎవరు, ఎందుకు వచ్చారో చెప్పాలి. తర్వాత వారి సమయం మీకు కొంచెం ఇవ్వమని అడగాలి. మీరు చెప్పింది విన్న తర్వాత వాళ్ళు ఏం చెయ్యాలో చెప్పాలి.
4. వాళ్లకేమన్న ప్రశ్నలుంటే, మీరు చెప్పింది విన్నతర్వాత అడగొచ్చని చెప్పాలి.
5. మీరు చెప్పాల్సింది (పుస్తకంలో వున్న రీతిలో)

కోవిడ్ గురించిన సాధారణ సమాచారం:
ఆ. కోవిడ్ అంటే ఏంటి?
బి. కోవిడ్ ఎలా వ్యాపిస్తుంది?
సి. కోవిడ్ నుండి ఎలా రక్షించుకోవాలి?

కోవిడ్ లక్షణాలని ఎలా గుర్తించాలి
ఆ. తేలికపాటి లక్షణాలు ఏవి?
బి. ఆ ఇంట్లోఎవరయినా 50 ఏళ్ల పై బడిన వాళ్ళు, ఇప్పటికే కింది ఆరోగ్య సమస్యలతో వున్న వాళ్ళు ఎవరయినా ఉన్నారేమో కనుక్కోవాలి: బి.పి , షుగర్, ఊపిరి తిత్తులు, గుండె, కిడ్నీ సమస్యలు, కేన్సర్ వంటి సమస్యలు.
సి. ఏ లక్షణాలు వచ్చినప్పుడు దవాఖానకు వెంటనే వెళ్ళాలి?

ఇంట్లో ఎవరికన్నా కోవిడ్ -19 టెస్టులో పాజిటివ్ వచ్చిన వారు ఉంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? (పుస్తకం లో వున్నవి చెప్పండి)

ఎ. అందరూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు
బి. బాత్రూమ్లు, వాష్ బేసిన్లు
సి. తీసుకోవాల్సిన ఆహారం
డి. రోగిని చూసుకుంటున్న వాళ్ళు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
ఇ. మాస్క్ ఎలా పెట్టుకోవాలి, ఎప్పుడు మార్చుకోవాలి, పారేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

7. కోవిడ్ వచ్చిన రోగులని, వారి కుటుంబాలని వెలి వెయ్యకూడదని, కోలుకున్న వారు బస్తి కి చాలా ఉపయోగపడతారని, వారి అవసరం చాల ఉందని చెప్పాలి.

8. ఎమర్జెన్సీ నంబర్లు చూపించాలి.
9. రేషన్ కిట్లు, క్లినింగ్ కిట్ల గురించి చెప్పాలి
10. వారి ఫోన్ నంబర్ తీసుకోవాలి. అక్కడే ఒకసారి ఆ నంబర్ కి ఫోన్ చేసి కనెక్ట్ అవుతుందో లేదో చూసుకోవాలి
10. ఒక పుస్తకం ఇవ్వాలి

## రెండవ సారి వెళ్ళినప్పుడు ఏం చెయ్యాలి? ఏం చెప్పాలి?

1. మాస్క్ పెట్టుకుని, దూరం పాటించాలి.
2. కోవిడ్ 19 పాజిటివ్ వచ్చిన వారిని, అలాగే కోవిడ్ లక్షణాలు వున్న వారి ఇళ్ళకి వెళ్లి వారి పరిస్థితి గురించి కనుక్కోవాలి.
3. లక్షణాలు వున్న వారికి టెస్టు చేయించాలి.
4. బస్తీలో కోవిడ్ పాజిటివ్ వచ్చిన వారు హోమ్ ఐసోలేషన్ లోనే వున్నారా లేదా అనేది చూడాలి. వారి ఇంటికి వెళ్ళినప్పుడు ఇంటి పరిస్థితి జాగ్రత్తగా గమనించి, వాళ్ళకి ఇసోలేషన్ నియమాలు పాటించటంలో ఏమయినా సమస్యలున్నాయేమో కనుక్కోవాలి. అవసరమయితే వేరే వాళ్ళకి ఫోన్ చేసి ఆ సమస్యలకి పరిష్కారం కనుక్కుని ఆ ఇంటి వాళ్లకి అలా చెయ్యమని చెప్పాలి.
5. ఏ రోగికయినా, లేదా కోవిడ్ లక్షణాలు వున్న వారికి కానీ హోమ్ ఐసోలేషన్ సరిపోదు, వారికి డాక్టర్ల సూపర్ విజన్ అవసరం అని మీకు అనిపిస్తే, ప్రభుత్వం నడిపే ఐసోలేషన్ సెంటర్లకి పంపించాలి .
6. కోవిడ్ పాజిటివ్ వ్యక్తుల ఇంటికి వెళ్ళినప్పుడు, కోవిడ్ ఛాంపియన్లు కోవిడ్ వచ్చినప్పుడు ఇంట్లో పాటించాల్సిన నియమాల గురించి చెప్పాలి. దాని కోసం పుస్తకాన్ని వాడుకోవాలి.
7. రోజు రెండు సార్లు ఫోన్ చేసి వారి పరిస్థితిని మొబైల్ అప్ లో రికార్డు చెయ్యాలి.
8. బస్తి పెద్దలని భయంతో, వివరాలని చెప్పటానికి సిద్ధంగా లేని కుటుంబాలేమయినా ఉన్నాయేమో కనుక్కోవాలి. వారి ఇళ్ళకి వెళ్లి ఆ కుటుంబాలతో మాట్లాడాలి.
9. రేషన్ కిట్లు, హైజీన్ కిట్లు వారికి అందాయేమో కనుక్కోవాలి.

## అనుబంధం A

కరోనా పేషేంటు గురించి కావాల్సిన ఈ మౌలిక సమాచారం రిజిస్టర్ చెయ్యాలి: పేరు, లింగం, వయసు, అడ్రస్, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, ఇంకేమయిన జబ్బులున్నాయా - ఈవివరాలని పేషేంట్ ఐడి కి ఎదురుగా రాయాలి.

ఆ తర్వాత వెళ్ళినప్పుడు తెలుసుకున్న వివరాలన్నీ గూగుల్ షీట్ లో మరొక టేబుల్ లో పేషేంట్ ఐడి దగ్గర రాయాలి.

ఒక పేషంట్ కేసు హిస్టరీ అంటే - ఒక పేషంట్ గురించి వారి ఐడి ఎదురుగా టేబుల్స్ లో పొందుపరిచిన వివరాల గురించిన నివేదిక. దానిలో వారి రిజిస్ట్రేషన్ వివరాలు మరియు తర్వాత వారి ఇంటికి వెళ్ళినప్పుడు సేకరించిన వివరాలు ఉండాలి.